

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 3, జూలై 2025

6 పేజీలు



# కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటన





### సీఎంకు స్వాగతం పలికిన జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు

### రెండు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన

### కుప్పంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం

### తుమిశి వద్ద ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి

కుప్పం జూలై 2 మనం న్యూస్: స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ప్రారంభించిన సీఎంవీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశారనిరూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర పూర్తైన హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులనురూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తితాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి జరిగిందనిగోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులువెయ్యిమంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లు అందజేత 3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ. 21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించిన ముఖ్యమంత్రిఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా అవతరించనున్న కుప్పంకామన్ ట్రీట్ మెంట్ సెంటర్ లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పంపేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్సు లైఫ్ సపోర్టు అంబులెన్సులు ప్రారంభించిన సీఎం400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణదీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు అందనున్న సౌర విద్యుత్ కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్టును అలాగే1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించినారు

400 మంది డ్వాక్రా మహిళలకు ఇ- సైకిళ్లు సీఎం చేతుల మీదుగాచేసినారు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూనెలకు రూ.100 కోట్ల చొప్పున ఏడాదిలో రూ.1200 కోట్లకు పైన నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఖర్చు చేసిందనిస్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో అద్భుతమైన అభివృద్ధి జరగబోతోంది.16 వేలకు పైగా ఉద్యోగాలు స్థానిక యువతకు రాబోతున్నాయనిఈ మేరకు వివిధ పరిశ్రమలతో ఎంఓయూలు కుదుర్చుకుంటున్నాం.కుప్పం ప్రజలను చంద్రబాబు తన బిడ్డలుగా భావిస్తున్నారని అన్నారు

దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎంపీ మాట్లాడుతూరాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమాన్ని ప్రభుత్వం సమానంగా చూస్తోందనిసూపర్ సిక్స్ లో ప్రధానమైన హామీలన్నీ ఏడాదిలోనే పూర్తి అయ్యాయి.చిత్తూరు జిల్లాలో 80 శాతం మేర రోడ్లు సీసీ రహదారులుగా మారాయనిస్థానిక యువతకు ఉద్యోగాలు పెద్ద ఎత్తున కలుగబోతున్నాయిరూ.1292 కోట్ల మేర నిధులు కూడా కుప్పం నియోజకవర్గం కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందనిచేసిన అభివృద్ధిని చెప్పుకోవాలి - విమర్శలు చేస్తున్న వారి నోళ్లు మూయించాలని ఎంపీ తెలిపారుకుప్పం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగంస్వర్ణ కుప్పం ప్రాజెక్టులో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల ప్రారంభం అనంతరం మాట్లాడిన సీఎం.చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రివిధ్వంసం చేసిన రాష్ట్రాన్ని వికాసం వైపుగా నడుపుతున్నాం.సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా.దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాంమని3890 కోట్ల వ్యయం చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాంకుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకువస్తాం.ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాంఅభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుందిఅప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఖర్చు చేయబోతున్నాంవిమానాశ్రయానికి భూములివ్వొద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారుఎయిర్ పోర్టుకు భూమి ఇచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తాంఅమరావతి రాజధానికి భూములిచ్చారు.. రాజధాని రైతులకూ ప్యాకేజీ ఇచ్చాం.కుప్పంలో ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానెల్ ఉండాలనిప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు నేను మీ వెంట పడతానుఇళ్లపై రూఫ్ టాప్ ద్వారా మనమే సొంతగా విద్యుత్ తయారు చేసుకోవచ్చు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తాంసూర్యఘర్ పథకాన్ని పూర్తిగా వినియోగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి ఉండదు.. కరెంటు ఛార్జీలు కట్టే పరిస్థితి కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకోవచ్చు ఇళ్లకే కాదు వ్యవసాయానికి సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలని వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగించుకోవచ్చు.. కేంద్ర ప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగిస్తాం కుప్పం రైల్వే స్టేషన్ ఆధునీకరిస్తాం, చెన్నైకి, బెంగళూరుకు వెళ్లే వారికి మరింత సౌకర్యంగా ఉంటుంది. పలమనేరు నుంచి కృష్ణగిరి రహదారికి 4 లేన్ల రహదారి వేస్తున్నాం కుప్పం నుంచి హొసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తాం కృష్ణగిరి, బెంగళూరు, కోలార్ ,చెన్నై లకూ మధ్య కేంద్రంగా కుప్పం మారుతుందని బ్రహ్మాండమైన అభివృద్ధి కుప్పంలో జరగబోతోంది కుప్పం రూపురేఖలు మార్చేందుకు ఓ అద్భుతమైన ప్రణాళిక తయారు చేశాం. కుప్పంలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశాం. నియోజకవర్గంలో అన్ని ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళిక చేస్తున్నాం కుప్పంలో గోకులం షెడ్లు కూడా పెద్ద ఎత్తున కట్టించాం నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికీ ఆవులను ఇచ్చాం.







## బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

### సీఎంకు స్వాగతం పలికిన జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు



శాంతిపురం మండలం జూలై 2 మనం న్యూస్: రెండు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన.కుప్పంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం.శాంతిపురం మండలం తుంశి వద్ద ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి.స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు.మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ప్రారంభించిన సీఎం.వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి ,రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర పూర్తైన హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ,రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి.తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి.గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి.1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లు అందజేత.3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ. 21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు.వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ.కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించిన ముఖ్యమంత్రి.ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా అవతరించనున్న కుప్పం.కామన్ ట్రీట్ మెంట్ సెంటర్ లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం.పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్సు లైఫ్ సపోర్టు అంబులెన్సులు ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు .పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ.దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు అందనున్న సౌర విద్యుత్ .కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్టును ప్రారంభించిన సీఎం.1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.400 మంది డ్వాక్రా మహిళలకు ఇ- సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# కుప్పం అభివృద్ధి కోసం రూ.1617 కోట్ల ఒప్పందాలు

### స్థానిక యువతకు శిక్షణ ఇవ్వనున్న హిందాల్కో ట్రస్ట్

### మరో మూడు సంస్థలతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఒప్పందాలు

### బ్రాండ్ కుప్పంతో గిఫ్ట్ హ్యాంపర్ తయారీ



కుప్పం జూలై 2. మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణకు సంబంధించి నాలుగు కంపెనీలతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రూ.1617 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. హిందాల్కో జనసేవా ట్రస్ట్ భాగస్వామ్యంతో కుప్పంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు కోసం ఒక ఒప్పందం కుదిరింది. మూడేళ్లలో వెయ్యి మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు గానూ హిందాల్కో ముందుకు వచ్చింది. మొత్తం 750 కుటుంబాలకు ఉపాధి కల్పించనుంది. 50 మంది బంగారు కుటుంబాలను కూడా హిందాల్కో ట్రస్ట్ దత్తత తీసుకోనుంది. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి కల్పించనున్నారు. ప్రస్తుతం ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారికీ రీస్కిల్ కార్యక్రమం కింద నైపుణ్యాలను అందించనున్నారు. రూ.200 కోట్ల వ్యయంతో ఇ-ఆటోలు, ఇ-బైక్స్, ఇ-స్వీపింగ్ ఎలక్ట్రిక్ మెషిన్ల తయారీ కంపెనీ స్థాపనకు గానూ ఇ- రాయస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఒప్పందం కుదిరింది. తద్వారా 410 మందికి ఉపాధి కలుగనుంది. కుప్పం నియోజకవర్గంలో ఇంటింటి చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ఇ-రాయస్ సంస్థ అందించనుంది. రూ.525 కోట్లతో సమీకృత పాల ఉత్పత్తుల పోషకాహార కాంప్లెక్స్ ఏర్పాటుకు గానూ ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ - కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా 7 వేల మందికి ప్రత్యక్ష , పరోక్షంగా ఉపాధి కల్పనతో పాటు స్థానిక పాడి రైతులకు ఏస్ ఇంటర్నేషనల్ సహకారం అందించనుంది. రోజుకు 7.5 లక్షల లీటర్ల పాలను ప్రాసెస్ చేసేలా ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో పాటు రూ.372.8 కోట్ల పెట్టుబడితో ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతోనూ కడ ఒప్పందం చేసుకుంది. 2 లక్షల మంది రైతులకు లబ్ది కలిగేలా ప్లాంట్ ను ఎస్వీఎఫ్ సోయా లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. 3 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. ఈ మూడు సంస్థలూ 2026 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ చేపట్టనున్నారు. దీంతో పాటు కుప్పంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేలా ఎస్పీడీసీఎల్ మరో ఒప్పందం చేసుకుంది. మరోవైపు కుప్పం బ్రాండ్ ప్రమోషన్ లో భాగంగా సహజ సిద్ధంగా దొరికే వస్తువులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్ ప్యాక్ ను స్థానిక ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్త తయారు చేశారు. స్థానికంగా కుప్పంలోనే దొరికే తేనె, జాస్మిన్, రోజ్ టీ, కుప్పం గ్రానైట్, ఆవు నెయ్యి ప్యాకెట్, బాత్ పౌడర్, మిల్లెట్ కుకీస్, కుప్పంలో దొరికే సోప్ నట్స్ తో గిఫ్ట్ హ్యాంపర్ రూపొందించారు. గిఫ్ట్ హ్యాంపర్ వస్తువులను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించి అభినందించారు.



## తిమ్మరాజుపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### పాల్గొన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు

శాంతిపురం మండలం జూలై 2 మనం న్యూస్: ఇంటింటికి ప్రచారం ప్రారంభించిన సీఎం చంద్రబాబు.ఇంటింటికి వెళ్లి బాగున్నారా అంటూ అప్యాయంగా పలకరించిన సీఎం.ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు.ఇంట్లో ఉన్న వారి వివరాలు.. పిల్లలు ఎంత వరకు చదువుకున్నారు.. డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్నారా.. గ్యాస్ కనెక్షన్ ఉందా లేదా అంటూ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు.ఓ ఇంటిలో తమకు బాత్రూం లేదని చంద్రబాబు దృష్టికి తెచ్చిన ఓ గృహిణి.బాత్రూం కట్టుకునేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్న సీఎం.ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందడానికి ఇంకేం చేస్తున్నారని వెంకటేష్ అనే తిమ్మరాజు పల్లికి చెందిన వ్యక్తిని అడిగిన చంద్రబాబు.ఆవులు కొనుక్కుంటే ఆర్థికంగా మరింత ఆదాయం వస్తుందని సూచించి.. ఆ మేరకు సాయం చేస్తామని చెప్పిన సీఎం.

# కుప్పం పర్యటనకు విచ్చేసిన ఏ.పి.సియం చంద్రబాబు

### ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు



కుప్పం :రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి శాంతి పురం మండలం, కడపల్లెలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.యం.శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి పాల్గొన్నారు...నిత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని , ఆయన సారధ్యంలో పని చేయడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు అన్నారు..రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం శ్రీ చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుస్తామని ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ గారు అన్నారు..కుప్పాన్నీ ప్రపంచ చిత్ర పటంలో నిలిపిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు.

## బుద్ధుని "తల" నరికి కాళ్ల దగ్గర పెట్టారు

### సిసి కెమోరాలు కూడా ధ్వంసం చేశారు



మదనపల్లె, జూలై 2,మనం న్యూస్: మదనపల్లె రూరల్ మండలం, అంకిశెట్టిపల్లి "బుద్ధునికొండ"పైనున్న తథాగతుడు గౌతమ బుద్ధుని విగ్రహం ధ్వంసం చేశారు. దిమ్మెపై నుండి విగ్రహాన్ని క్రిందకు తోసేసి, "తల"ను నరికి, కాళ్ళ దగ్గర ఉంచారు. గతంలో కూడా దుండగులు ఇక్కడ మూడు విగ్రహాలు, సీసీ కెమోరాలు ధ్వంసం చేశారు. గతంలో విగ్రహాల ధ్వంసంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోలేదు. అందుకే దుండగులు బరితెగించి మళ్ళీ నాలుగో విగ్రహం ధ్వంసం చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా బుద్ధుని విగ్రహాల ధ్వంసంపై తీవ్రంగా స్పందించాలని పి టీ ఎం శివప్రసాద్ కోరారు

# మాది ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ ప్రభుత్వం

**ఓర్వలేకే.. వైకాపా.., కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోంది**

**అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టండి**

**మంచి చేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి**

**ప్రజల కష్టాలను తెలుసుకునేందుకే... ఇంటింటికి టీడీపీ...**

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**



పలమనేరు (చిత్తూరు): మాది ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ప్రగతిని చూసి ఓర్వలేక.. వైకాపా.. చిత్తశుద్ధితో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేస్తోందని.., పనికట్టుకుని అసత్య ప్రచారాలు చేసే వైసిపి నేతల విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాలని వారు టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సుపరిపాలనలో తొలి అడుగు..., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని బుధవారం పలమనేరు నియోజకవర్గం, వి.కోట మండలం, పడిగాల కుప్పం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కోట మండల ధ్యక్షుడు రంగనాథన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి..ముఖ్య అతిథులుగా హాజరు కాగా...., టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్.మనోహర్..,చూడా చైర్పర్సన్ కఠారి హేమలత.., అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా వారంతా... పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధిగా ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు పరచిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను చేరువ చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటును పారిశ్రామిక హబ్ తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. ఐతే...తమ మనగడ కోసం వైసిపి..ప్రజాభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మా మంచి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు సహించరని.., భవిష్యత్తులో వైకాపాకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఇప్పటి వరకు తాము చేసిన మంచి పనులను ప్రజానీకానికి వివరించేందుకే.. సుపరిపాలనలో తొలి అడుగు..., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు. అదే సమయంలో ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు.. తాము సైతం ప్రజలతోపాటే ఉంటామని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఉద్ఘాటించారు.

# రియల్టర్ ప్రాణాలు తీసిన వడ్డీ రాకాసురులు

**మదనపల్లె లో కోరలు సాస్తున్న క్రూర మృగాలు**

**అప్పు ఇచ్చేది కొంచెం తిరిగి వసూలు చేసేది కొండంత**

**పైసా పెట్టుబడి లేకుండా కోట్లల్లో వ్యాపారం**

**అమాయకులు, రియల్టర్లు ఉద్యోగులే వడ్డీ రాకాసురులకు టార్గెట్**

మదనపల్లె, జూలై 2,మనం న్యూస్: నిన్న మొన్నటి వరకు గౌరీ లాంటి అమాయకులను నాశనం చేశారు. ఇప్పుడు మదనపల్లె నియోజకవర్గం లోని ఫేమస్ రియాల్టర్ బొజ్జ రాజేంద్రను బలి తీసుకున్నారు. ఇంకా ఎందరినీ వడ్డీ వ్యాపారులు బలి తీసుకుంటే అధికారుల్లో కదలిక వస్తుందో. బొజ్జ రాజేంద్ర కుటుంబాలు లాగా ఇంకెందరి కుటుంబాలు అనాధలుగా మారాల్సి వస్తుందో.. తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన వడ్డీ వ్యాపారులు కూడా మదనపల్లెలో కుప్పలు తిప్పలుగా చక్రవడ్డీలకు అప్పులు ఇస్తూ అమాయకులను వేధిస్తున్నారు తమిళనాడు వడ్డీ వ్యాపారులకు దినసరి కూలీలే టార్గెట్ తెల్లవారి ఆరు గంటలకే.. ఇంటి ముందు వడ్డీ వ్యాపారి వాలిపోయి లెక్కల బుక్కు తిరగేస్తూ.. చిట్టా విప్పి చదువుతూ ఈ వారం కంతు కట్టి తీరాల్సిందే.. అంటూ బూతు పురాణాలు ప్రారంభిస్తాడు ఇలాంటివారు ఒక్కర ఇతర వేల సంఖ్యలో రాకాసురులు వడ్డికి వడ్డీలను వసూలు చేస్తూ రాబందులుగా మారి ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. ఈ కోవకు చెందినదే మొన్న రెడ్డీస్ కాలనీలో ఉండే కారు డ్రైవర్ భార్య గౌరీ లక్ష అప్పుకు పదిన్నర లక్ష వడ్డీ కట్టి కుటుంబం శిథిలమైపోయిందని కంటతడి పెట్టి మీడియా ముందు వాపోవడం తెలిసిందే. ఈరోజు అనగా బుధవారం సాయంత్రం పేరు ప్రఖ్యాతులు ఉన్న రియల్టర్ బొజ్జ రాజేంద్ర కు వడ్డీ రాకాసురులు పట్టి వేధించడంతో గౌరీ గతి పట్టింది. ఆడది అయినా ఆమె చనిపోలేదు. కానీ మాగాడు గా వడ్డీ రాకాసురులను ఎదిరించలేక ఓడిపోయాడు. సెల్ఫీ వీడియో తీసుకుని ఉరేసుకుని మృతి చెందాడు. చనిపోయే ముందు సెల్ఫీ వీడియోలో మాట్లాడిన మాటలు వింటున్న ప్రతి ఒక్కరు కంటతడి పెట్టాల్సిన దుస్థితి మదనపల్లిలో నెలకొంది... రియల్టర్ బొజ్జ రాజేంద్ర మాట్లాడిని చివరి మాటలు... వడ్డీ రాకాసురుల వేధింపులు తాళలేక సమాజంలో భార్యా పిల్లలతో అందరిలాగా బతకాలని చాలా ఆశ ఉంది. సమాజంలో గౌరవంగా బ్రతకాలని ఉంది.. ఎన్నో కష్టాలు పడతావున్న.. ఎక్కడో ఏమరిపోయి మోసపోతున్న.. ఏదో అనుకుంటే ఏదో అయిపోతుంది. నా బిడ్డకు తోడుగా ఉండవలసిన వాడిని. నా బిడ్డకు భార్యకు శాపంగా మారిన... వారికీ అన్యాయం చేసి వెళ్ళిపోతున్నా... ఎక్కడ ఎక్కడ డబ్బు కట్టడు.. ఆయన ముంచేస్తాడని చెడు ప్రచారం చేశారు. ఎట్ల పడితే అట్లా మాట్లాడి వడ్డీ మీద వడ్డీలు వసూలు చేసి నన్ను ఎక్కడా కాకుండా చేశారు.. చాలా కోలుకోలేని పరిస్థితిలో ఉన్న... అసలు ఏం మాట్లాడాలో అర్థం కాలేదని ఉద్వేగంగా కన్నీటిపర్వంతమయ్యాడు... అప్పులు నా ప్రాణం తీసేస్తున్నారు నన్ను సమాజంలో బ్రతకనివ్వడం లేదు అందుకే వెళ్ళిపోతున్న... అంటూ చివరి సారిగా కంటతడి పెట్టి తన ఆఫీసులో నేను ఎవరికీ ఏ హాని చేయలేదు.. బ్లాక్మెయిల్ తట్టుకోలేక చనిపోతున్నారని ఉరేసుకుని చనిపోయాడు.

# చెవిరెడ్డి అరెస్ట్ అప్రజాస్వామ్యమే: వైకాపా

**భాకారపేటలో వై.కా.పా శ్రేణులు నల్ల బ్యాడ్జ్ లతో నిరసనలు**





చిన్నగొట్టిగల్లు జూలై 2మనం న్యూస్: మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని లిక్కర్ కేసులో అరెస్ట్ చేయడం ముమ్మాటికీ అప్రజాస్వామ్యమేనంటూ వైస్సార్సీపీ పార్టీ శ్రేణులు ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. బుధవారం ఎంపీపీ యుగంధర్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సహదేవ రెడ్డి, పార్టీ కన్వీనర్ సింహాల మోహన్ ల సంయుక్త ఆధ్వర్యంలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ భాకారపేట గాంధీ విగ్రహం ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై కక్ష్య సాధింపు చర్యలకు దిగుతోందన్నారు. ఈ ధోరణి మానుకోవాలని హెచ్చరించారు. డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ సహదేవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, అక్రమ కేసులతో వేధింపులకు గురి చేస్తున్నారని పోరాడటం తప్ప పారిపోవడం, లొంగిపోవడం చెవిరెడ్డికే కాదు ఆయన సైనికులకు చేతకాదన్నారు. కన్వీనర్ సింహల మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు కూటమి ప్రభుత్వం కుట్రలను భగ్నం చేస్తామని , కడిగిన ముత్యంలా చెవిరెడ్డిని బయటకు తీసుకువస్తామన్నారు. సర్పంచ్ సాకిరి భూపాల్ మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోరాటాల నాయకుడని,అరెస్ట లతో చెవిరెడ్డిని బయపెట్టాలనుకోవడం మూర్ఖత్వమే అన్నారు. మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు నక్కా హరి నాధ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు, అంబేద్కర్ రాజ్యాంగమే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ, చెవిరెడ్డి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూప మహేంద్ర రెడ్డి,వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి,సర్పంచ్ శంకర్ రెడ్డి, మనోహర్,తమ్మిశెట్టి గురుశంకర్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు

**ఎమ్మెల్యే పులివర్తి నాని**

**కూటమి ప్రభుత్వం, మంచి ప్రభుత్వం ఆశీర్వదించండి**

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తొలి అడుగుతో ఇంటింట ప్రచారం**

**తిరుపతి రూరల్ తెదేపా మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి**





తిరుపతి రూరల్, జూన్ 02 (మనం న్యూస్) సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కలిసి బుధవారం తిరుపతి రూరల్ మంగళంలో ప్రారంభించారు. ముందుగా మంగళంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుమల నగర్ పంచాయతీ తుడా క్వార్టర్స్ నందు 27 లక్షల రూపాయలతో నూతనంగా వేసిన సిసి రోడ్డును ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలు చంద్రగిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేసే గత పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న తేడాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఏడాది పాలనలోని ప్రజలకు మార్పు చూపించామన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో అన్నిటిని అమలు చేస్తున్నామన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అనేక మార్పులను తీసుకువచ్చామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరితోందని ఎలాంటి దౌర్జన్యాలు, రౌడీయిజం లేకుండా ప్రజల ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజలు ఆశీర్వదించలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సుపరిపాలనను వివరిస్తూ..ఇంటింటికి వెళ్లిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి

తొట్టంబేడు జూలై 2, మనం న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి.. అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పేడు మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లారు. ఈ సందర్భంగా రెడ్డి వారి గురువారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం నిధులతో లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్లు శివశంకర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గమహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి యూనిట్ ఇంచార్జ్ మునేయ్య విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి పార్టీ నాయకులు నాదమునిశెట్టి మురళి యాదవ్ శంకర్ రెడ్డి ధనంజయులు గురవయ్య యాదవ్ మునికృష్ణ యాదవ్ బాలకృష్ణ వెంకటేష్ శివ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

## పూతలపట్టుచావడిలో కొలువుదీరిన మొహరం పీర్లు

**అట్టహాసంగా పీర్లుఉత్సవం**



పూతలపట్టు జూలై 2 (మనం న్యూస్): హిందూ ముస్లిం భాయ్ భాయ్ అందరూ అన్నా తమ్ముళ్లు అనే నినాదంతో పూతలపట్టు పీర్లుచావడి వద్ద మంగళవారం అర్ధరాత్రి నందు పీర్లు నిలిపినారు మూడు రోజులు పాటు జరిగే మొహరం పండగ సందర్భంగా పీర్ల చావడిని విద్యుత్ దీపాలతో అలంకరణతో అట్టహాసంగా అలంకరణ చేశారు బజారుకు ఇరువైపులా విద్యుత్ లైట్లు కనులవిందగా అలంకరించినారు రాత్రి ముస్లిం సోదరులు పీర్లుతీసుకొని చావడి నుండి బజారే వీధి గుండా అల్లా అక్బర్ అంటూ కేరింతల వేసుకుంటూ ఒకరికొకరు ఆలింగణం చేసుకొని వారి భక్తిని చాటుకున్నారు శనివారం రాత్రి అగ్నిగుండ మంట వేసి ఆదివారం ఉదయం సుమారు నాలుగు ఐదు గంటల మధ్య లో కొంతమంది మొక్కుబడి ఉన్న హిందువులు ముస్లింలు పీర్లుతీసుకొని స్నానమరించి అగ్నిగుండం నందు మూడుసార్లు అటు ఇటు తొక్కుకుంటూ అల్లాను తలచుకుంటూ తమ భక్తిని చాటుకుంటారు పీర్లను చూపరులకు కనువిందుగా కలిగించే విధంగా పూర్తిగా మల్లెపూలతో అలంకరించారు అగ్నిగుండం ప్రవేశం అనంతరం నెల్లూరు నందు జరుగు రొట్టెల పండగ మొక్కుబడి ఉన్న ముస్లింలు కొంతమంది హిందువులు కూడా అక్కడికి వెళ్లే జరుగు గందోత్సవాన్ని తిలకించి వస్తారు తమ కోరికలన్నీ నెరవేరుతుందని నమ్మకమైన రొట్టెలు ఒకరికొకరు మార్చుకుంటారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు రషీదు హైదరవల్లి ఆచరహాన్ ఖాదర్ మాబు సద్దాం గౌస్ ఇమ్రాన్ నజీర్ రఫీ మాబు షఫీ గౌష్ బాషా తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుడు సురేష్‌కి ఆర్థిక సాయం అందించిన కిషన్ చందు



వెదురు కుప్పం. మనం న్యూస్ జూలై 2:వెదురు కుప్పం మండలం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ , ఆదేశాల మేరకు, గత నెల 28వ తారీఖున ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొని తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై,గాయాలు పాలైన వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ చెందిన తెలుగుదేశం కార్యకర్త సురేష్ ని, పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్, బూత్ కన్వీనర్ సువ్వాల ముని రాజారెడ్డి, మరియు యువ నాయకులు మురళి రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం!"

**పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్**





పూతలపట్టు జూలై 2 (మనం న్యూస్): ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు సుపరిపాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సపరి పాలనతో తొలగడుగు కార్యక్రమాన్ని బుధవారం పూతపట్టు మండలం కమ్మ గుట్టపల్లి నందు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రారంభించారు ఈ సందర్భంగా అతనికి గ్రామస్తులు మంగళహారతులతో గజమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుగులేని ప్రజా స్పందనతో ముందుకు ప్రజలను తీసుకెళు తున్నామన్నారు ఇందులో భాగంగా మండలంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని వారికి దగ్గరుండి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని ఆయన అన్నారు ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలములో అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు ప్రజల మద్దతు కూటమి ప్రభుత్వం బలమని ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల ముందే చెప్పేందుకు ఈ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని ఆయన అన్నారు కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దొరబాబు చౌదరి నాయకులు గుంటూరు మురళి కార్తికేయనమాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి ప్రజలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఘనంగా పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు...




పలమనేరు మనం న్యూస్ 2: పలమనేరు పట్టణం నందు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారము ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మరియమ్మ గుడి మాజీ చైర్మన్, ఫుడ్ వేర్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు జగ్గా నాయకత్వంలో క్యాట్ ల ఫారం నుండి జాతీయ రహదారికి ఇరువైపులా డిజిటల్ బ్యానర్లను అమర్చారు, అలాగే పట్టణం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా వచ్చి, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పుష్పగుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే స్థానిక ఆలయాల నందు అమర్నాథరెడ్డి పేరిట పూజలు, నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి పట్టణంలో అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు మొదలుపెట్టారు. కార్యకర్తలు, ప్రజలు, పార్టీకి సంబంధించిన పలువురు సీనియర్ నాయకులు, అమర్నాథరెడ్డి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాభినందనలు తెలిపారు. ఇందులో ప్రధానంగా పార్టీ సీనియర్ నాయకులు పట్టణానికి సంబంధించిన జగ్గా ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అలాగే అనాధ వృద్ధులకు అన్నదానం చేయడం తోపాటు మిఠాయిలు మంచిపెట్టారు. ఈ సందర్భంగా జగ్గా మాట్లాడుతూ పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మరెన్నో ఉన్నత పదవులు ఆశ్రయించి, పట్టణానికి పట్టణ ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు, మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, అలాగే తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు మన నన్ను ఎల్లవేళ పొందాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ ప్రజలు, వివిధ మండలాల నుంచి వచ్చిన, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

## రాయలపురంలో విష జ్వరంతో బాలిక మృతి

చంద్రగిరి: చంద్రగిరి పట్టణం సమీపంలోని రాయలపురం పంచాయతీలో విష జ్వరంతో జాస్మిన్ (16) మృతి చెందినది. స్థానికులు అందించిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. జాస్మిన్ వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నా వైద్య సిబ్బంది కన్నెత్తి చూడలేదు. బుధవారం జ్వరం అధికమై ఫిట్స్ ( మూర్ఛ) రావడంతో చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మధ్యాహ్నం ఒంటి గంటకు మృతి చెందినా వైద్యసిబ్బంది కనీసం విష జ్వరాలు అదుపుకు ఎలాంటి మెడికల్ క్యాంపులో నిర్వహించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయల్ పురం గ్రామంలో ఎలాంటి పారుశుద్ధ్య పనులు కూడా చేపట్టకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాస్మిన్ మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ వున్నారు.

## వైభవంగా అష్టోత్తర శత కలశాభిషేకం



తిరుచానూరు, జూలై 02 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో బుధవారం అష్టోత్తర శత కలశాభిషేకమును వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల మొదటి బుధవారం ఆలయంలో ఈ సేవను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ముందుగా వివిధ సుగంధ ద్రవ్యాలతో నింపిన 108 కలశాలను అమ్మవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆగమ శాస్త్రోక్తంగా అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ లు రమేష్, ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో నెల్లూరు ఎం.పీ. వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




తిరుచానూరు, జూలై 02 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని నెల్లూరు ఎం.పీ. వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మల్లం రవికుమార్ రెడ్డి




యాంకర్:తాడేపల్లి వైసిపి పార్టీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి నిర్వహించిన రాష్ట్ర స్థాయి పార్టీ యువజన విభాగం సమావేశంలో తిరుపతి నుంచి వైసిపి రాష్ట్ర నాయకులు మల్లం రవికుమార్ రెడ్డి తో పాటు మరికొందరు యువజన నాయకులు పాల్గొన్నారు.ప్రజల సమస్యలను అధికార పార్టీ కి వినిపించే విధంగా ముందుకు వెళ్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీకి యువత, విద్యార్థి విభాగాలే కీలకమని పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని అధినేత మార్గదర్శనం చేశారని మల్లం రవికుమార్ రెడ్డి తెలిపారు.

## లఘు వైష్ణవి దేవిగా అమ్మగారు







చౌడేపల్లి జూలై 2 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదీపట్లలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో 7వ రోజు శ్రీ లఘు వైష్ణవి అలంకారంలో దర్శనమిచ్చింది అమ్మవారిని దర్శించుకున్న వారికి భయ నివారణ రక్షణ విజయం భూ గృహ సమస్య పరిష్కారం జరుగును ఉదయాన్నే అమ్మవారికి అభిషేకం చేస్తారు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు ఉభయదారులుగా పుంగనూరుకు చెందిన రామస్వామి రెడ్డి ధర్మపత్ని మాధవిలు ఉభయ దారులుగా వ్యవహరించారు

## శ్రీ వైఎస్ జగన్ చిత్తూరు జిల్లా పర్యటన పై శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్




ఈ నెల 9న శ్రీ వైఎస్ జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో పర్యటించి మామిడి రైతులను పరామర్శిస్తారుకూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయికనీసం పంటలకు గిట్టుబాటు ధర కూడా దొరకని పరిస్థితి

ఇప్పటికే అనేకమంది రైతులను శ్రీ వైఎస్ జగన్ కలసి వారి కష్టాలు తెలుసుకున్నారుచిత్తూరు లో ప్రసిద్ధి చెందిన మామిడిని కొనుక్కునే వారు లేరు... తూతూ మంత్రం గా ప్రభుత్వం రూ.4 గిట్టుబాటు ధర ప్రకటించిందిరైతులు మామిడికాయలు రోడ్డు పక్కన పడేసే పరిస్థితి వచ్చింది... ఇటీవల కాలంలో ఇలాంటి పరిస్థితి టమాటో రైతులు చూసారునా జీవితంలో ఇలాంటి దారుణమైన పరిస్థితులు ఎన్నడూ చూడలేరుఫ్యాక్టరీలు గత ఏడాది పల్ప్ నే ఇంకా విక్రయించని పరిస్థితి... అనేకమంది గతంలో కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ రైతులకు మద్దతు ధర దొరకనప్పుడు కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేసి రైతులకు మద్దతుగా నిలిచారుపల్ప్ సిండికేట్ నా పని అంటూ నా పై విష ప్రచారం చేస్తున్నారుఅలాంటప్పుడు నా పై కేసు ఎందుకు పెట్టలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, వైసీపీ అధికారంలో ఉన్న ఎల్లో మీడియాకు నా పైన విమర్శలు చేయడం అలవాటేపల్ప్ ఫ్యాక్టరీలు 90 శాతం టీడీపీ వారివి ఉంటే... టీడీపీ దిన పత్రికలు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇదంతా చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారుకూటమి ప్రభుత్వం తమ తప్పుని సరిదిద్దుకోకుండా శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై పచ్చ మీడియా ద్వారా విమర్శలు చేస్తున్నారుఈ నెల 9న బంగారుపాళ్యం లో శ్రీ వైఎస్ జగన్ పర్యటన ఉంటుంది

## చెంబకూరు ప్రైమరి స్కూల్లో అడ్మిషన్ను భేష్

### మండల విద్యాశాఖ అధికారి హేమలత




రామసముద్రం జులై 2 మనం న్యూస్ :రామసముద్రం మండలం చెంబకూరు తెలుగు ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు వరకు 38 మంది నూతన అడ్మిషన్ లు జరిగాయని ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియచేసారు. ఇందుకు కృషి చేసిన మండలవిద్యాశాఖధికారి 1 హేమలత,మండలవిద్యా శాఖాధికారి 2 ఆంజనేయులు మరియు ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ఉపాధ్యాయులు కు, సిఆర్పీ లకు, యాజమాన్యకమిటీ గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు.

# బ్రిటీషు వాళ్ళు ఎంత ప్రయత్నించిన ఆర్పలేకపోయిన శివ జ్యోతి

### నేటికీ అఖండలంగా ప్రజ్వరిల్లుతోంది






శ్రీకాళహస్తి జూలై 2 మనం న్యూస్: పంచభూత లింగాలలో వాయు లింగం శ్రీ కాళహస్తి లో ఉన్నది.ఇక్కడి పరమేశ్వరుడు వాయువుకు ప్రతీక.వాయును కంటికి కనిపించదు.కనుక వాయువుకు సంకేతంగా గర్భ గుడిలో శివ జ్యోతి కదలడం ద్వారా శివుడు వాయువు రూపంలో వ్యక్తమవుతున్నాడని విశ్వసిస్తాం.గర్భ గుడిలోకి వేరే ఏ మార్గము ద్వారా గాలి ప్రవేశించడానికి వీలు లేదు.అయితే బ్రిటిషు వాళ్ళు మనలను పాలించే రోజుల్లో మన విశ్వాసాన్ని మూఢ నమ్మకంగా ఋజువు చేయాలన్న ఉద్దేశ్యంతో ఆలయం తలుపులన్నీ మూసివేస్తే గాలి ( ఆక్సిజన్ ) అందక శివ జ్యోతి ఆరిపోతుందని చెప్పారు.అలా చేయడం ధర్మం కాదని ఎంతగా వారించినా అధికార మదం చేత బలవంతంగా ఆలయాన్ని మూసివేసారు. 24 గంటలు గడచినా గర్భ గుడిలోని శివ జ్యోతి దేదీప్యమానంగా కదులుతూ ప్రజ్వలిస్తూనే ఉన్నది.అలా పరీక్షించిన బ్రిటీషు అధికారి శరీర భాగాలు ఒక్కొకటిగా చచ్చుబడిపోతు వొంట్లోని వేడి తగ్గిపోతూ ఊపిరి అందడం కష్టమయ్యింది.అప్పుడు స్వామి వారి మహిమ వల్లే కాబోలు ఇలా జరిగిందని తన తప్పు తెలుసుకుని వెంటనే ఆలయాన్ని తెరిపించి ప్రత్యేక పూజలు చేయమని అర్చకులకు మనవి చేసాడు.తనని ఆలయంలోకి తీసుకెళ్ళమని చెప్పి అక్కడ స్వామి వారిని సేవించగా పూర్ణ చైతన్యం కలిగింది. అంతే కాకుండా ఈ స్వామి వారిని ఒక శ్రీ – సాలెపురుగు , కాళము – ఒక పాము , హస్తి – ఒక ఏనుగు పూజించడం ద్వారా ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అనే పేరు వచ్చింది. శ్రీ కాళహస్తి మహత్యం తిన్నడు భక్త కన్నప్పగా మారిన వైనంద్వాపరయుగంలో అర్జునుడే కలియుగంలో తిన్నడిగా అవతరించాడు. ఆ తిన్నడే భక్త కన్నప్పగా కీర్తి గడించాడు. తిన్నడి పుట్టుపూర్వోత్తరాలను, ఆతడు భక్త కన్నప్పగా మారిన వైనము తెలుసుకుందాం.అర్జునునుడు ఆ జన్మలో శివసాయుజ్యం పొందలేక పోవడాన మరో జన్మ ఎత్తాడు. తండై, నాథనాథ దంపతులు తిన్నడి తల్లిదండ్రులు.

తిన్నడు బోయ కుటుంబంలో జన్మించినందున రోజూ వేటకు వెళ్ళేవాడు. ఒకరోజు వేటాడటం పూర్తయ్యాక అడవిలోనే ఓ చెట్టుకింద నిద్రపోయాడు. అలా పడుకున్నప్పుడు తిన్నడికి మహాశివుడు కనిపించి కొద్ది దూరంలో ఉన్న గుడికి వెళ్ళమని చెప్పినట్లు కల వచ్చింది. తిన్నడు నిద్ర నుండి మేల్కొనగానే ఒక దుప్పి కనిపించింది. తిన్నడు దాన్ని వేటాడుతూ వెళ్ళి మొగలేరు చేరుకున్నాడు. అక్కడ సరిగ్గా తనకు కలలో కనిపించిన శివలింగం దర్శనమిచ్చింది. తిన్నడు మురిసిపోయి "అయ్యా, శివయ్యా! నీకు నామీద ప్రేమ ఉంటే మా ఇంటికి రా" అని పిలిచాడు. మహాశివుడు రాకపోవడంతో తిన్నడు ఇల్లూవాకిలీ మరచి అక్కడే ఉండిపోయాడు. ఇక పొద్దస్తమానం శివుని సేవలోనే గడపసాగాడు. ఉదయం లేస్తూనే శివలింగం ఉన్న ప్రదేశాన్ని ఊడ్చి శుభ్రం చేస్తాడు. నోటితో నీళ్ళు తెచ్చి శివలింగానికి అభిషేకం చేస్తాడు. చేతుల్లో పట్టినన్ని బిల్వపత్రాలు తెచ్చి లింగాన్ని అలంకరిస్తాడు. వేటాడి తెచ్చిన మాంసాన్ని నైవేద్యంగా సమర్పిస్తాడు.

అదే ఊరిలో ఉన్న శివగోచార అనే భక్తుడికి తిన్నడి తీరుతెన్ను నచ్చలేదు. నోటితో నీళ్ళు తెచ్చి శివలింగంమీద పోయడం, మాంసాహారం నైవేద్యంగా పెట్టడం అంతా జుగుప్స కలిగించింది. "మహాశివా, ఈ విపరీతాన్ని నేను చూడలేకపోతున్నాను. పాపపంకిలమైన పనులు చేయడమే కాదు, చూడటమూ ఘోరమే.. ఇంతకంటే చనిపోవడం మేలు..." అని దుఃఖిస్తూ, తలను శివలింగానికి కొట్టుకుని చనిపోబోయాడు. మహాశివుడు చిరునవ్వు నవ్వి "ఆగు.. తొందరపడకు.. ఇక్కడే దాక్కుని, ఏం జరగబోతోందో చూడు.." అన్నాడు. శివగోచారుడు మహాశివుడు చెప్పినట్లే చేశాడు. శివలింగం చాటుగా వెళ్ళి నిలబడ్డాడు. అప్పుడే నోటితో నీళ్ళు తెచ్చిన తిన్నడు ఎప్పట్లాగే శివలింగానికి అభిషేకం చేశాడు. బిల్వపత్రాలతో అలంకరించి, మాంసాన్ని నైవేద్యంగా సమర్పించి పూజ చేశాడు. అయితే, శివుడు తనకు పెట్టిన నైవేద్యాన్ని ఆరగించలేదు. ఎందుకిలా జరిగింది, శివుడు తనను తిరస్కరిస్తున్నాడా అనుకుని బాధగా చూశాడు తిన్నడు. తీరా చూస్తే, శివుడి కంటిలోంచి కన్నీరు కారుతోంది.

రుద్రుని నేత్రంలోంచి కన్నీరు కారడం తిన్నడు భరించలేకపోయాడు. తిన్నడు పరిగెత్తుకుంటూ వెళ్ళి ఔషధ మొక్కల ఆకులు తెచ్చి, రాతిమీద నూరి, దానితో కంటికి కట్టు కట్టాడు. తీరా చూస్తే, రెండో కంటి నుండి రక్తం కారుతోంది. ఇక తిన్నడు సహించలేకపోయాడు. బాణంతో తన కన్ను తొలగించి మహాశివునికి అమర్చాడు. కానీ, అప్పుడు మొదటి కంటిలోంచి రక్తం కారడం మొదలైంది.తిన్నడు మరింత దుఃఖిస్తూ, "శివా, విచారించకు.. నా రెండో కన్ను కూడా తీసి పెడతాను.." అంటూ శివుడికి రక్తం కారుతున్న కంటిని గుర్తించేందుకు తన కాలిని, ఆ కన్ను దగ్గర పెట్టి, రెండో కంటిని పెకిలించి తీసి శివునికి అమర్చబోయాడు.అదంతా వెనకనుంచి చూస్తున్న శివగోచారి ఆశ్చర్యానికి అంతు లేకపోయింది.తిన్నడి అపరిమిత భక్తిప్రపత్తులకు శివుడు ప్రత్యక్షమయ్యాడు. తిన్నడు మరో కన్ను పెకిలించకుండా వారించి, "భక్తా, నీ నిస్వార్థ భక్తికి మెచ్చాను.. కన్ను అప్పగించిన నువ్వు ఇకపై కన్నప్పగా ప్రసిద్ధమౌతావు... సిసలైన భక్తుడిగా చిరస్థాయిగా నిలిచిపోతావు.." అంటూ శివసాయుజ్యాన్నీ ప్రసాదించాడు. శివగోచారుడు ఆ ఉదంతాన్ని కళ్ళప్పగించి చూస్తుండిపోయాడు.

# కుప్పం ను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేస్తాం








### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన పనుల్ని చేస్తున్నాం

### స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

శాంతిపురం మండలం జూలై 2 మనం న్యూస్: రెండు రోజుల కుప్పం నియోజవర్గ పర్యటనలో భాగంగా బుధవారం నాడు తుమ్మిసి మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని వికాసం వైపుగా నడుపుతున్నాం అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా.దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాం.రూ. 3890 కోట్ల వ్యయం చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం.కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్ల తీసుకువస్తాం అన్నారు.ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాం.అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది,అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన..?అప్పు తెచ్చి అభివృద్ధి చేసి వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ.గతేడాదిగా రాష్ట్రంలో ఈ విధానాన్నే అవలంబిస్తున్నాం.ప్రజలంతా ఆశీర్వదించబట్టే ఏడాదిగా సుపరిపాలనను రాష్ట్రంలో అందిస్తున్నాం.కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన పనుల్ని చేస్తున్నాం.ఇప్పటికే రూ.125 కోట్ల విలువైన పనులు కూడా పూర్తి అయ్యాయి.రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పని చేసాం.గతంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయకూడదని దీపం పథకం అమలు చేశాం.నాడు దీపంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం.. నేడు దీపం 2.0తో ఉచిత సిలెండర్లు ఇస్తున్నాం.స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహదారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నాం.కుప్పం నియోజకవర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంట గ్యాస్ ఉంది.బ్రాండ్ కుప్పం ఎస్టాబ్లిష్ చేస్తాం.గతంలో బ్రాండ్ కుప్పం అనేది లేదు.ఇప్పుడు ఆ దిశగా కుప్పంలో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం.

కుప్పంలో ఎయిర్ పోర్టు రాబోతోంది.

ఎయిర్ పోర్టు అంటే అభివృద్ధి.రూ 850 కోట్లను కుప్పం విమానాశ్రయానికి ఖర్చు చేయబోతున్నాం,విమానాశ్రయానికి భూములివ్వొద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు,ఎయిర్ పోర్టుకు భూమి ఇచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తాం.అమరావతి రాజధానికి భూములిచ్చారు.. రాజధాని రైతులకూ ప్యాకేజీ ఇచ్చాం.కుప్పంలో ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానెల్ ఉండాలి.ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు నేను మీ వెంట పడతాను.ఇళ్లపై రూఫ్ టాప్ ద్వారా మనమే సొంతగా విద్యుత్ తయారు చేసుకోవచ్చు.ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం.బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తాం.సూర్యఘర్ పథకాన్ని పూర్తిగా వినియోగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి ఉండదు.. కరెంటు ఛార్జీలు కట్టే పరిస్థితి ఉండదన్నారు.కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకోవచ్చు. ఇళ్లకే కాదు వ్యవసాయానికి సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలి.వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగించుకోవచ్చు.. కేంద్ర ప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగిస్తాం.కుప్పం రైల్వే స్టేషన్ ఆధునీకరిస్తాం, చెన్నైకి, బెంగళూరుకు వెళ్లే వారికి మరింత సౌకర్యంగా ఉంటుంది.పలమనేరు నుంచి కృష్ణగిరి రహదారికి 4 లేన్ల రహదారి వేస్తున్నాం.కుప్పం నుంచి హొసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తాం.కృష్ణగిరి, బెంగళూరు, కోలార్ ,చెన్నై లకూ మధ్య కేంద్రంగా కుప్పం మారుతుంది.బ్రహ్మాండమైన అభివృద్ధి కుప్పంలో జరగబోతోంది.కుప్పం రూపురేఖలు మార్చేందుకు ఓ అద్భుతమైన ప్రణాళిక తయారు చేశాం.కుప్పంలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశాం.నియోజకవర్గంలో అన్ని ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళిక చేస్తున్నాం.కుప్పంలో గోకులం షెడ్లు కూడా పెద్ద ఎత్తున కట్టించాం.నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికీ ఆవులను ఇచ్చాం. అదే ఇప్పుడు ప్రతి ఇంటికీ ఆదాయాన్ని సమకూరుస్తోంది.వచ్చే రోజుల్లో కుప్పంలో 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతుంది.130 ఇ– ఆటోలతో చెత్త సేకరణ చేస్తున్నాం.ఎలక్ట్రిక్ ఆటోలతో తడిచెత్త, పొడిచెత్త సేకరిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం మారింది.పర్యాటక కేంద్రంగానూ కుప్పాన్ని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేస్తున్నాం.హార్టీ కల్చర్ హబ్ రాయలసీమ అయితే దానికి దిక్సూచిగా కుప్పం మారుతుంది.వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని కుప్పం యువతకు ఉపాధి, కల్పిస్తున్నాం.

నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం బాగుండాలి.కుప్పంలో డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నాం.బిల్ గేట్స్ ఫౌండేషన్ – టాటాతో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం.పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేస్తున్నాం.కుప్పం నియోజకవర్గం కోసం జననాయకుడు పోర్టల్ ద్వారా నియోజకవర్గంలో సమస్యలు, అర్జీలకు పరిష్కారం చేస్తాం.10,393 మంది బంగారు కుటుంబాలు కుప్పంలో ఉన్నాయి.వీరందరికీ మార్గదర్శులను అనుసంధానం చేస్తాం.కుప్పంలో 400 మంది డ్వాక్రా మహిళలకు ఇ–సైకిళ్లను అందిస్తున్నాం.ఎక్కువ శ్రమ లేకుండా సైకిల్ తొక్కవచ్చు.. వ్యాయామం కోసం కూడా సైకిల్ తొక్కాలి.అందుకే సైకిల్ ఈజ్ ది బెస్ట్, సైకిల్ తొక్కితే ఆరోగ్యం – ఆనందం, సైకిలే శాశ్వతం.

వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కింద ఔత్సాహికుల్ని ప్రోత్సహిస్తాం.గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు.22ఏ భూముల్ని ఇష్టానుసారం అమ్మేశారు.రాష్ట్రంలో భూవివాదాలు లేకుండా, ఆక్రమణలు లేకుండా కాపాడే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంది.గతంలో క్వార్టర్ బాటిల్ తాగి నానా యాగీ చేశారు. అఘాయిత్యాలు చేశారు.రౌడీయిజం చేస్తే ఆటలు సాగనివ్వను.ప్రస్తుతం ఉన్నది సీబీఎన్–2014 కాదు.. సీబీఎన్–1995.9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాపై ఎప్పుడైనా నేరారోపణలు ఉన్నాయా..?ఇప్పుడు కొందరు రాజకీయాలను నేరమయం చేస్తున్నారు.బాబాయిని చంపి.. నాపై నేరం మోపారు. కారు కింద వారి కార్యకర్తల్నే తొక్కించి.. కుక్కపిల్లలా రోడ్డు పక్కన పడేశారు.ఇప్పుడు వారి కార్యకర్త మరణానికి కారణం ప్రభుత్వమేనంటున్నారు.కోడికత్తి, గులకరాయి లాంటి డ్రామాలాడి నాపైనే నెపం పెట్టారు.హత్యా రాజకీయాలు, శవరాజకీయాలు చేయను.. నాకు తెలిసింది ప్రజాహిత రాజకీయాలు మాత్రమే.రాక్షసులపై యుద్ధం చేస్తున్నా.. అభివృద్ధి సంక్షేమ కోసం యజ్ఞం చేస్తున్నా.. యజ్ఞ ఫలితాలను ప్రజలకు అందిస్తాను.తప్పు చేసే వ్యక్తుల్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు.వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందుతున్నాయి.ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండానే పౌరసేవలు అందేలా వాట్సప్ గవర్నెన్సును రూపొందించాం.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమస్కు పరిష్కారం లభించేలా కార్యాచరణ చేపడుతున్నాం. కులాలు మతాలు కాదు కావాల్సింది అభివృద్దే. తద్వారా నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నదే నా ఆకాంక్ష.ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి.. అందుకే నెల రోజుల పాటు కార్యక్రమాన్ని

# కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం: మేకల తిరుమలరెడ్డి

### సుపరిపాలనలో తొలిఅడుగు టిడిపి ఇంటింట ప్రచారం.



రామచంద్రపురం: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, చంద్రగిరి శాసనసభ్యులు శ్రీ పులివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని )సూచనల రావిళ్ళవారిపల్లి పంచాయితీ బ్రాహ్మణ కాలవ ఏ ఏ డబ్ల్యు నందు కూటమి ప్రభుత్వం ఎడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఏడాది పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను సాధించిన విజయాలను వివరించడం జరిగింది . నియోజకవర్గంలో శాసనసభ్యులు శ్రీ పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) మండలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది. మండలంలో మూడు కోట్ల 50 లక్షలతో గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది . గుడ్డోడు కనుమ రోడ్డును మూడున్నర కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మించడం జరిగింది మండలంలోని మహిళలకు 10 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగింది . రైతులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. రాయలచెరువు కట్టపై బస్సు షెల్టర్, ఫిష్ మార్కెట్ నిర్మించడం జరిగిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈతమాకుల ఉమాపతి నాయుడు, ఆర్ గిరి నాయుడు, కే నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్, ఎల్ సురేందర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ కే మధుసూదన్ రెడ్డి, కే ముని రామిరెడ్డి, కే ధనంజయ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హస్త కళాకారులకు కూటమి ప్రభుత్వం అండ ఉంటుంది

**జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్**

**కళాకారులను ప్రభుత్వం మరింతగా ప్రోత్సోహించాలి.**

**హస్త కళలు కాపాడటమే ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రిల లక్ష్యం**

**ఏపి హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్**





తిరుపతి కలెక్టరేట్, జూలై 02 (మనం న్యూస్) హస్త కళాకారులు మంచి జీవనోపాధి పెంపొందించుకోవాలంటే వారు తయారు చేసిన వస్తువులు యొక్క ఉత్పత్తి, లాభం, ప్రచారం చాలా అవసరమని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా డా.ఎస్.వెంకటేశ్వర్, ఎపి హ్యాండ్ క్రాఫ్ట్స్ చైర్మన్ డా.హరి ప్రసాద్ తో కలసి డిఆర్డిఎ, డిఐసి, లేపాక్షి, శిల్పారామం, టూరిజం, నాబార్డ్, హ్యాండ్ లూమ్స్, ఖాదీ బోర్డ్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ల అధికారులతో, హస్త కళలు, హ్యాండ్ లూమ్స్ కళాకారులు, అసోసిఎషన్, సొసైటీల వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో చుట్టుపక్కల గ్రామాల లోని చిన్న కుటుంబాలు నుంచి కూడా ఎంతోమంది హస్త, కళంకారీ కళల పైన ఆధారపడి తమ జీవనోపాధి చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో కలంకారి, హస్త కళలకు, మాధవమాల, వెంకటగిరి చీరలకు, పాపా నాయుడుపేట పూసల కళాకారులకు దేశవ్యాప్తంగా మంచి పేరు, గుర్తింపు రావడం జరిగిందని గర్వంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హస్త కళాకారులకు అండగా ఉంటుంది, వారి జీవనోపాధి పెంపొందించే దిశగా కృషి చేస్తుంది అని తెలిపారు. హస్త కళాకారుల కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. జిల్లాలో హస్త కళాకారుల సంబంధించిన సమావేశం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాకారులను, కళలను కాపాడుకోవాలని అనేది ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ లక్ష్యంతో హస్త కళాకారులను ప్రోత్సహించాలని అన్నారు. అగ్గిపెట్టెలో ఇమిడియెంత నేత నేసిన ఘనత మన కళాకారులది అని తెలిపారు. తిరుపతి, తిరుమలలో పర్యాటకులను ఆకర్షించే దిశగా లేపాక్షి షో రూమ్ లను ఏర్పాటు చేయడం వలన జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. శ్రీకాళహస్తి, తిరుపతి పుత్తూరులో ఎక్కువగా కళాకారులు చేత స్వయంగా తయారైన వస్తువులను అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ప్రధానమంత్రికి సమర్పించడం జరిగిందని ఇది గర్వించ దగ్గ విషయం అని అన్నారు. మాధవమాలలో పనిచేసే కళాకారులకు జీవనోపాధి పెంపొందించే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు. వారికి జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నారు.సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ , ఎ.పి హ్యాండి క్రాఫ్ట్స్ చైర్మన్ తో కలసి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కళంకారీ, హ్యాండి క్రాఫ్ట్స్ శాఖా వారు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించి వాటి తయారీ విధానం గురించి కళాకారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశ అనంతరరం వుడ్ కార్వింగ్, కళంకారీ , హ్యాండ్ లూమ్స్ రంగాలలో జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన వివిధ కళాకారులకు జిల్లా కలెక్టర్ సాలువ, మోమెంతో తో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడి హస్తకళలు సత్యమూర్తి, ఎడి చేనేత వస్త్రాలు రమేష్, ఎడి. ఎపికెవిఐబి. వెంకట రావు, ఎడి. ఎంఎస్ఎంఈ. మూర్తి, ఎల్డిఎం రవి కుమార్, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, పిడి డిఆర్డిఎ శోభన్ బాబు, ఎపిడి ప్రభావతి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్రశేఖర్, సెట్విన్ సీఈవో మోహన్ కుమార్, కళాశృష్టి ఎన్జిఓ దశరథ ఆచారి, బాలాజీ వుడ్ కార్వింగ్ ఆర్టిస్ట్ దొరస్వామి, జిల్లా అధికారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తంగా మారుతున్న స్విమ్స్ ప్రాంగణం




తిరుపతి జూలై 2 మనం న్యూస్ : స్విమ్స్ ఆసుపత్రి ప్రాంగణం రోజు రోజుకు ఉద్రిక్తంగా మారుతున్నది. కార్మికులు వేతనాలు పెంచాలని, హోదాను మార్చాలని చేపట్టిన ఉద్యమం రోజురోజుకు తీవ్రతరమవుతున్నది. సమ్మెకు సన్నద్ధమైన కార్మికులను, సంఘాలతో %ూ% ఆసుపత్రి యాజమాన్యం తమకు నాలుగు రోజులు సమయం ఇవ్వాలని, టీటీడీ ఈవో అమెరికా నుంచి రావాల్సి ఉన్నందున, సంయమనం పాటించాలని యాజమాన్యం కోరింది. అంగీకరించిన కార్మిక సంఘం నేతలు వినూత్న రూపాలలో కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎనిమిది వందల మందికి పైగా కార్మికులు ప్రతిరోజు నల్ల బ్యాడ్జీలు, డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరవుతున్నారు. జూన్ 4వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు 17వ తేదీ వరకు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. 17వ తేదీన లేబర్ కార్యాలయం ఎదుట వందలాది మందితో ధర్నాను నిర్వహించారు. సమయం తీసుకున్న యాజమాన్యం 24వ తేదీ నాటికి పరిష్కరిస్తామని హామీ కూడా ఇచ్చింది. 24వ తేదీకి సమస్యలు పరిష్కరించకపోవడంతో లేబర్ కార్యాలయం ఎదుట మరో మారు ధర్నా నిర్వహించారు. యాజమాన్యం రాతపూర్వక ఒప్పందాలు, హామీలు ఇవ్వడం మినహా సమస్య పరిష్కరించడంలో చొరవ చూపలేకపోతున్నదని టీటీడీ పరిపాలనా భవనం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించారు. సమస్యలు పరిష్కారం కాక పోవడంతో ఈనెల 26వ తేదీ నుంచి స్విమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో రిలే నిరాహారదీక్షల శిబిరం నిర్వహిస్తున్నారు. గంటపాటు విధులు బహిష్కరిస్తేనే నర్సులు, డాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమ్మె గనక జరిగితే ఆసుపత్రిలో నష్టం ఎక్కువగా ఉంటుంది. 1800 మంది అవుట్ పేషెంట్లు, వెయ్యి మంది ఇన్ పేషెంట్లు, మరో వెయ్యి మందికి పైగా వారి సహాయకులతో నిత్యం రద్దీగా ఉండే స్విమ్స్ ఆసుపత్రిలో పరిస్థితులు రోజురోజుకు ఉద్రిక్తంగా మారుతున్నా టీటీడీ యాజమాన్యం పట్టించుకుని పరిష్కారం చేయడంలో తాత్సారం ప్రదర్శిస్తున్నది. స్విమ్స్ యాజమాన్యం, కార్మిక సంఘాలు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుతో సమావేశమైనా %ూ%ఇంతవరకు పరిష్కారానికి నోచుకోకపోవడంపై తీవ్రమైన విమర్శలు వినవస్తున్నాయి.కార్మికులు చేస్తున్న ఆందోళన సమంజసమైందని %ూ% వారికి వేతనాలు పెంచాలని అన్ని వర్గాల వారు చెబుతున్నా%ూ% రాతపూర్వక ఒప్పందాలు... కార్మిక సంఘాలతో చేసుకున్నా అమలు విషయంలో యాజమాన్యం ఎందుకు బాధ్యతగా వ్యవహరించడం లేదు పలువురికి అర్థం కావడం లేదు. విభజనానంతరం రాష్ట్రంలో స్విమ్స్ ఆసుపత్రికి ప్రాముఖ్యత పెరిగింది. స్విమ్స్ ఆసుపత్రిని టీటీడీ లో విలీనం చేసిన తరువాత సమస్యలు పెరిగాయి. రాష్ట్రంలో ప్రతిష్టను ఆర్జించుకున్న ఆసుపత్రిని ప్రభుత్వం పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అర్హులైన వీధి విక్రయదారులు అందరికీ గుర్తింపు కార్డులు త్వరలోనే అందజేస్తాం.

**కమిషనర్ ఎన్.మౌర్య**





నగర్ పరిధిలో అర్హులైన వీధి విక్రయదారులు గుర్తించి అందరికీ నగరపాలక సంస్థ తరపున గుర్తింపు కార్డులు త్వరలో అందిస్తామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వీధి విక్రయదారులను గుర్తించడం, నిబంధనలపై వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీలు, ఆర్.పిలకు బుధవారం కచ్చపి ఆడిటోరియం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వీధి విక్రయదారుల పై జరుగుతున్న సర్వే పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ సర్వే రెండు మూడు రోజుల లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా సర్వే లో నమోదు కాని వీధి విక్రయదారులను సంబంధిత వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ, ఆర్.పిలతో నమోదు చేయించాలని అన్నారు. సర్వే పూర్తైన వెంటనే గుర్తించబడిన వీధి విక్రయదారులకు నగరపాలక సంస్థ ఆమోదంతో గుర్తింపు కార్డులను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా ఇతరులు గుర్తింపు కార్డులు ఇస్తే అవి చెల్లవని తెలిపారు. గుర్తింపు కార్డుల కొరకు 200 రూపాయలు ఇండియన్ బ్యాంకు టౌన్ వెండింగ్ కమిటీ, తిరుపతి అకౌంట్ (%ాదీ ూా/ఏ%- 8074122243) నకు జమ చేయాలని తెలిపారు. అనంతరం వెండింగ్ జోన్స్ ను ఏర్పాటు చేసి, కొన్ని గ్రీన్ జోన్స్ (ఫ్రీ వెండింగ్ జోన్స్), అంబర్ జోన్స్ (రిస్ట్రిక్టెడ్ వెండింగ్ జోన్స్) మరియు రెడ్ జోన్స్ (నో వెండింగ్ జోన్స్) ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రీన్ జోన్ నందు పూర్తిగా వ్యాపారం చేసుకోవడానికి అనుమతి ఇస్తారని, అంబర్ జోన్ నందు నిర్ణీత సమయము నందు మాత్రమే వ్యాపారం చేసుకోవచ్చునని, రెడ్ జోన్ నందు పూర్తిగా వ్యాపారము చేసుకోరాదని తెలిపారు. నగరపాలక సంస్థ గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే వ్యాపారం చేసుకొనుటకు అనుమతిస్తారని తెలిపారు. గుర్తింపు పొందిన వీధి విక్రయదారుల నుండి ఎటువంటి రుసుము ఎవ్వరికీ చెల్లించనవసరము లేదని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ మంజూరు చేసిన గుర్తింపు కార్డు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, మరి ఏ ఇతర ప్రైవేటు వ్యక్తులు మంజూరు చేసిన ఐ.డి కార్డులు చెల్లవని కూడా తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మెప్మా సి.యం.యంలు కృష్ణవేణి, సోమ కుమార్, సిఓలు, స్ట్రీట్ వెండార్స్ యూనియన్ నాయకులు శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 60కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**ప్రజా సమస్యలను వెంటనే.పరిష్కరిస్తున్నాం: కమిషనర్ ఎన్.మౌర్య**




ఏడాది కాలంలో నగరంలో 60 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 33, 9 వ డివిజన్ ల పరిధిలోని అబ్బన్న కాలనీలో మారుతీనగర్ పరిధిలో 19.25 లక్షలతో నూతనంగా నిర్మించిన యూజిడి లైన్, సిసి డ్రైన్, సిసి రోడ్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పోరేటర్లు దూది కుమారి, నరసింహాచ్చారి, నరేంద్ర, సికె రేవతి, శైలజ, వరికుంట్ల నారాయణలు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంగా నగరపాలక సంస్థలో పారదర్శకంగా పాలన అందిస్తున్నామని అన్నారు. గతంలో కార్పోరేషన్ పై 150కోట్ల అప్పుల భారం మోపగా, ప్రాధాన్యత క్రమంలో 75కోట్లు చెల్లించినట్లు ఆయన చెప్పారు. నగర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి 60కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టి కొన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన పనులు కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని డ్రైయిన్ లలో షిల్ట్ తీసి నీరు నిల్వకుండా చూస్తామని ఆయన తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువుగా ప్రజల నుంచి వస్తున్నాయని చెప్పారు. నగరంలోని మురుగునీరు తూకివాకం వెళ్ళే అవుట్ పాల్ ఏరియా రేణిగుంట ప్రాంతంలో రోడ్డు మధ్యలో కుంగిపోయిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని కోరామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి సుమారు 20 కోట్లతో డెమానుస్ట్రేషన్ ప్రాజెక్ట్ గా పరిష్కరించేందుకు ఆమోదం తెలిపింది అన్నారు. డ్రైనేజీ కాలువలు, డ్రైన్స్, సిసి రోడ్లు, వీధి లైట్ల సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి: పెద్ది రెడ్డి



మనం న్యూస్ సదుం జులై 2 :చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని ఆయా గ్రామాల్లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని మాజీ మంత్రి,పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్వగ్రామమైనయర్రాతి వారి పల్లెకు సతీసమేతంగా విచ్చేసి యర్రాతివారి పల్లిలో వెలసిన శ్రీ సదుమమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి కుమారుడు కేశఖండనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు అర్జీలను అందించారు. సానుకూలంగా స్పందించిన ఎం యల్ ఏ గ్రామాలలో ప్రజా సమస్యల పైన నాయకులు, కార్యకర్తలు, దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అంతే కాకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి, యువ నాయకులు సుధీర్ రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధనంజయ రెడ్డి, మండల ప్రెసిడెంట్ రెడ్డప్ప రెడ్డి, కువైట్ హరినాథరెడ్డి, ఎస్. ఎస్. డైరీ మేనేజర్ పురుషోత్తం రెడ్డి, మనీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కన్నులపండుగగా పుష్పయాగం


తిరుపతి,జూలై 2,మనం న్యూస్:తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో బుధవారం పుష్పయాగ మహొత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 9.30 – 11.30 గం.ల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది.గత బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకులు, అధికార, అనధికారులు, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసి, మరువం, దమనం, బిల్వం, పన్నీరాకు వంటి 6 రకాల పత్రాలు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పాలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు విరాళంగా అందించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఇవో గోపినాథ్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాధితులకు సిపాయి భరోసా



శ్రీకాళహస్తి జూలై 2 మనం న్యూస్: శ్రీకాళహస్తి మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సోమయ్య మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను చిత్తూరు తిరుపతి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం ఎమ్మెల్సీ సిపాయి భరోసా కింద ఒక సంవత్సరానికి సరిపడా 40 రకాల నిత్య అవసరకులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి బాలాజీ రెడ్డి భరత్ రెడ్డి బాబు డాక్టర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు

## నేటి నుచి సుపరిపాలనలో తొలిఅడుగులిబొజ్జల సుధీర్ రెడ్డి




ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడుమండలంలోని చిన్నసింగమలలోని" వీరభద్ర స్వామినీ దర్శించుకుని సింగమలపంచాయతీలో పర్యటించరు,సుపరిపాలనలో తొలిఅడుగు 4.1 పేరిట అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రతి గడపాకు వెళ్లి. కూటమిప్రభుత్వంలో ఏడాది పాలనలో ఏంచేశారో సంక్షేమపథకాలతో ఎటువంటి సుపరిపాలన అందజేశారో, రాబోయే రోజుల్లో ఏమి చేయబోతున్నారో . ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో ఎలా గాడిలో పెట్టామో,నియోజకవర్గాలు, గ్రామాల అభివృద్ధికి సర్కార్ ఎలా కృషి చేసిందో కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు శ్రీ అంకయ్య చౌదరి ,రాష్ట్ర కార్యదర్శులు ,మండల పార్టీ మాజీ అధ్యక్షులు,పార్టీ పెద్దలు మరియు క్లస్టర్ ఇంచార్జిలు ,క్లస్టర్ కోకన్వీనర్లు ,యూనిట్ ఇన్చార్జులు,భూత్ ఇంచార్జిలు గ్రామ కమిటీ అధ్యక్షులు మండల పార్టీ నాయకులు ,అనుబంధ కమిటీ సభ్యులుపాల్గొన్నారు

## విశ్వం కాలేజీలో రెండు రోజుల అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ శిక్ష




కురబలకోట, జూలై 2, మనం న్యూస్: మండలంలోని అంగల్లుకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు రెండు రోజులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం జరిగినది. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా ఇంపోడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ అజయ్ భగవత్ పాల్గొని, విశ్వం ఇంజనీరింగ్ అధ్యాపకులకు రెండు రోజులు అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము నందు

విద్యార్థి అభ్యసనా పద్ధతులు కాగ్నిటివ్, సైకో మెంటర్, యాటిట్యూడ్ డెవలప్మెంట్, క్యాటగిరిస్ అఫ్ స్కిల్స్, ఎక్స్టర్నల్ మోటివేషన్, సాంకేతిక నైపుణ్య ధోరణులు వాటి ప్రాముఖ్యత, టీచర్ మరియు ఉపాధ్యాయుల మధ్య విన్నుత మోటివేషన్స్ ద్వారా అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు పాఠ్యాంశాలు నేర్చుకొనుటలో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యా లక్ష్యాల ప్రణాళిక రూపకల్పన, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని మాన్యంగా అంచనా వేసే విధానాలపై లోతుగా అవగాహన కలిగించారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా విధానంలో విద్యా బోధన పద్ధతులు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివిధ స్థాయిలలో ఉన్న మెలకువలు వాటి వివరణలు అధ్యాపకులకు విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి తెలియజేశారు. విశ్వం ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ ఎం ప్రభాకర్ రెడ్డి ఈ విధానం ద్వారా విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధిస్తారని కావున అధ్యాపకులందరూ ఈ ఔట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ పై పట్టు సాధించాలని అధ్యాపకులందరికీ సూచించారు



## టిడిపి సీనియర్ నాయకులు మేకల చంద్రప్ప మృతి

### అంత్యక్రియల్లో పాల్గొన్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే దొమ్మాలపాటి రమేష్

రామసముద్రం జూలై 2 మనం న్యూస్: రామసముద్రం మండలం ఎలవానెల్లూరు పంచాయతి కొత్తూరు కు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మేకల చంద్రప్ప బుధవారం మృతి చెందారు.ఇతను గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ చంద్రప్ప అంత్యక్రియలలో పాల్గొని మృతునికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రప్ప మృతి పార్టీకి తీరని లోటని,పార్టీకి చంద్రప్ప చేసిన సేవలను మరువలేనివనీ ,అతని కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గజ్జల సీతప్ప,కొండూరు నారాయణరెడ్డి, శివప్ప, చిన్నా స్వామి,రాజేష్, వెంకటరమణ, మురుగ ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయాన్ని పరిశీలించిన డి.ఎస్.పి



శ్రీకాళహస్తి జూలై 2, మనం న్యూస్, శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదిసమేత ధర్మరాజస్వామి అలయంలో వార్షిక తిరునాళ్లు పురస్కరించుకొని ద్రౌపదీదేవి కల్యాణోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ ద్రౌపతి అర్జున కల్యాణం కన్నులపండువగా సాగింది. భక్తుల విశేష సంఖ్యలోపాల్గొని వేడుకను తిలకించారు. అనంతరం డి.ఎస్.పి నరసింహమూర్తి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి తో కలిసి 4వ తేదీ నిర్వహించే అర్జున తపస్సు ఆరవతేదీనా నిర్వహించే అగ్నిగుండ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పకడ్బందీగా పోలీసు వ్యవస్థతో గట్టి బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లలో పర్యవేక్షించారు. డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ. శ్రీకాళహస్తి దేవస్థానం అనుసంధానమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి దేవస్థానం నందు జూన్ 27వ తేదీ నుంచి జూలై 09వ తేదీ వరకు నిర్వహింపబడే తిరునాళ్లు అత్యంత ముఖ్యమైన ఘట్టాలు 4వ తేదీ అర్జున తపస్సు ఆరవ తేదీన నిర్వహించే అగ్నిగుండ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగనివ్వకుండా పగడ్బందీగా బందోబస్తు నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామన్నారు. ఈ వేడుకలలో భక్త సమూహంలో కొంతమంది దొంగలు వారి చేతివాటం చూపించేందుకు ఉంటారని ,అలాంటి వారిపై తమ పోలీస్ వ్యవస్థ గట్టి నిఘా ఏర్పాటు చేస్తామన్నారు ,భక్తులు కూడా తమ తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలని ఆయన భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రామసముద్రం మండల ఇంచార్జ్ ఎంపిడిఓ గా గఫూర్ భాష బాధ్యతలు



రామసముద్రం జులై 2 మనం న్యూస్: రామసముద్రం మండలం ఇంచార్జ్ ఎంపిడిఓ గా గఫూర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన ఇక్కడే డిప్యూటీ ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తుండగా ఉన్నతాధి కారుల ఆదేశం మేరకు ఎంపీడీఓ గా అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన చెప్పారు .గతంలో ఇక్కడ ఎంపిడిఓ గా పనిచేసిన భానుప్రసాద్ సాధారణ బదిలీలో భాగంగా కలకడకు బదిలీ అయ్యారు. ఇంచార్జ్ ఎంపిడిఓ గఫూర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యాక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానని అన్నారు.

## బెంగళూరు - చెన్నై ఎక్స్ప్రెస్ హైవే బ్రిడ్జి పనులు చేస్తూ వెస్ట్ బెంగాల్ చెందిన వ్యక్తి బ్రిడ్జి పై నుండి పడి మృతి



బంగారుపాళ్యం జూలై 2. మనం న్యూస్: బంగారుపాలెం మండలం మొగిలి పంచాయతీ మొగిలివారి పల్లి సమీపంలో బెంగాల్ రాష్ట్రం సతీష్ నగర్ కు చెందిన ఆశిష్ మండే వయస్సు 31 సంవత్సరములు (తండ్రి) దయాల్ మండల్ అను అతను తన గ్రామస్తులతో కలిసి బంగారుపాళ్యం మొగిలి వారి పల్లి సమీపంలో బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే రోడ్డులో మొగలివారిపల్లి వద్ద బ్రిడ్జి పైన సెంట్రింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు ఆశిష్ మండల్ అను అతను మంగళవారం ఉదయం 9:30 గంటలకు బ్రిడ్జిపై నుండి కింద పడిపోవడం జరిగింది. అతని తలకు రక్త గాయం అవడం తో అతనిని బంగారు పాలెం ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వచ్చి ప్రథమ శక్తి చేసుకుని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడి నుండి తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకొని వెళ్ళినారు. అతను బుధవారం ఉదయం 8.00 గంటలకు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. ఈ కేసును బంగారు పాల్యం ఏఎస్ఐ మల్లప్ప నాయుడు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోండి...

### ధరలు లేక చెట్లలోనే తోతాపురి, నీలం కాయలు...
### ధరల పతనంతో తారుమారైన రైతుల స్థితిగతులు...
### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త ఎస్. నిస్సార్ అహమ్మద్



మదనపల్లె, జూలై 2,మనం న్యూస్: మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రభుత్వాన్ని కోరారు. మామిడి రైతుల దుస్థితి పైన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ధరలు లేక చెట్లలోనే తోతాపురి, నీలం తదితర కాయలు అలాగే వదిలేయడంతో కాయలు మాగి నేలరాలాతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చెట్లలోనే ఉండి రాలేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితులు రైతుల దీన స్థితికి నిదర్శనం అన్నారు. ధరలు లేక రైతాంగం పడుతున్న కష్టాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అద్యయనం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకుగిట్టుబాటు ధరలు లేక రైతులు విలవిల లాడుచున్నారన్నారని, గతంలో ఎన్నడూ చూడని విధంగా మామిడిని తోటల్లోనే వదిలేయడం, పీకిన కాయలు అమ్ముడుపోక రోడ్లపైనే పారేయడం వంటి గడ్డు పరిస్థితులను ఎన్నడూ చూడలేదన్నారు. తోతాపురి మామిడి కాయ ధరలు కిలోకు రూ.4 ఇవ్వక తోటల్లోనే రైతులు వదిలేస్తుండడం బాధాకరమన్నారు. కాయలను కోసి మార్కెట్లకు తరలించినా కోతల కూలీలు, రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదని అన్నారు. మామిడి రైతులకు ప్రభుత్వం అన్నిరకాల సహాయం చేయాలని, ధరల స్థిరికరణ నిధి ఏర్పాటు చేసిన ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు..

# క్యాన్సర్ బాధ్యత బాలుడికి రూ 10వేలు అందజేత.

చౌడేపల్లి జూలై 2 మనం న్యూస్: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విద్యార్థి షాహిద్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న ఘటన మంగళవారం చోసుచేసుకుంది వివరాలిలాఉన్నాయి... చౌడేపల్లె గడ్డంవారిపల్లె రోడ్డులో గల జగనన్న కాలనీలో నివాసమున్న షాజహాన్, నౌహీరాలకుమారుడు షాహిద్ ఇటీవల పదోతరగతి 472 మార్కులు సాధించి పాసైయ్యాడు. 2024 డిసెంబర్‌లో ఇంటి వద్ద కబడ్డీ ఆడుతుండగా జారిపడడంతో కుడి చెయ్యికు గాయమైంది. తేలికగా అనుకొన్న అతడికి చేదు అనుభవం ఎదురైంది. నొప్పి అధికంగా కావడంతో పుంగనూరు, మదనపల్లె, తిరుపతి లో వైద్యసేలందించినా ఫలితంలేకపోవడంతో వైద్యుల సూచనల మేరకు బెంగళూరు కొలంభియా ఆసుపత్రికి వెళ్ళారు. అక్కడి వైద్యులు



పరీక్షలు నిర్వహించి బోన్ క్యాన్సర్‌గా నిర్ధారించారు.

కార్పెటర్‌గా కూలీ పనులు చేస్తున్న తండ్రి సుమారు రూ:2 లక్షలు పైగా ఖర్చుచేశారు. ప్రస్తుతం కీమోథెరఫి చేస్తున్నట్లు తెలిపారు. పేదరికంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అతడు వైఎస్సార్‌సీపీ, జిల్లా ఉప్యాధ్యక్షుడు ఎన్.దామోదరరాజు దృష్టికి తీసుకెళ్ళారు. మాజీమంత్రి సహకారంతో మంజూరైన రూ:10 వేలు నగదును బాధితుడి తల్లితండ్రులకు అందజేశారు. ఇంకనూ ఆసుపత్రికి అయ్యే ఖర్చును ఎంపీ పివి. మిథున్‌రెడ్డి సహకారంతో పీఎం రిలీఫ్ పండ్‌తోపాటు తమ సహకారంతో చేయూతనిస్తామని భరోసా ఇచ్చారు. ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దామోదరరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్తాఫ్ ఉన్నారు.

# కూటమి ప్రభుత్వ సుపరిపాలన వివరిస్తూ..ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే గురజాల..

### యోగక్షేమాలు అడుగుతూ... ప్రభుత్వ విజయాలను తెలియజేస్తూ..

### చిత్తూరులో మొదటి రోజు అట్టహాసంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ " ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమం





(చిత్తూరు,జూలై02,మనం న్యూస్) : కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరించారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి.. అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలతో పాటు.. చిత్తూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్తూరు నగరపాలక పరిధిలో ఎం.అగ్రహారం, మురుకంబట్టు, టి చవటపల్లి, దొడ్డిపల్లి, కట్టమంచి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లారు. మొదటిరోజు కార్యక్రమాలను ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు సీఆర్ రాజన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులతో కలిసి దొడ్డిపల్లి సప్త కనికలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం నిధులతో లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎం అగ్రహారం, చవటపల్లిలో నీటి సమస్యను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సత్వరం బోరు తవ్విస్తామన్నారు. చవటపల్లిలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక పాఠశాల, వార్డు సచివాలయాలను సందర్శించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నాయకులు వి.సురేంద్ర కుమార్, కాజూరు బాలాజీ, త్యాగరాజులు, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రెండు వార్డుల్లో... "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం చిత్తూరు నగరపాలక పరిధిలో 5, 6వ వార్డుల్లో సాయంత్రం 3 గంటల నుంచి ప్రారంభమవుతుంది.

# బాబు పాలనలో రాజ్యం సుభోజ్యం.. సుభీక్షం..!





### పార్టీ మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి

### ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా అభ్యుదయం కోసం అహర్నిశలు గా కృషి చేస్తున్నట్లు వెల్లడి

### సంక్షేమాల పూబాటలలో సాగిన... కూటమి తొలి పయణం ...!

చిన్నగొట్టిగల్లు జూలై 2 సూర్య న్యూస్: అవ్వా... తాత....మీకు పింఛన్లు అందుతున్నాయా?.. నిన్ననే సామె తీసుకునింది... నాలుగు వేలు రూపాయలు.!. అంటూ ఒక్కొక్క పింఛన్ లబ్ధిదారులు. తమ్ముడు... బాబు. డి.యస్సి పరీక్షలు రాశారా?.. అన్న బాగా రాశాము. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా... బళ్లో పాఠాలు చెప్పే ఐయ్యవారు కావాలని... ఈసారి నారా చంద్రబాబు నాయుడు పుణ్యమా అని ఆయన అమలు చేస్తున్న డిఎస్సి పరీక్షలతో నా కల నెరవేరబోతున్నదన్నా... ఐయ్యోరు కావడం గ్యారంటీ అన్నా.....అంటూ ఓ నిరుద్యోగి.... అక్కా.... ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న గ్యాస్ సిలిండర్ సబ్సిడీని తీసుకుంటున్నారా?...ఓ.... ఇట్టా గ్యాస్ తీసుకోవడం... అట్టా సబ్సిడీ డబ్బులు మా అకౌంట్లో పడిపోతున్నాయన్నా..!.. అక్కా.. మీ ఇంట్లో ఉన్న ఒక్కొక్క పిల్లోడికి చంద్రబాబు నాయుడు ఇస్తున్న తల్లికి వందనం పథకం తో 13000 రూపాయలు డబ్బోచ్చిందా?... దండం దండం స్వామి మీ పార్టీ పుణ్యాన లచ్చనంగా పిల్లోళ్ల చదువుల ఖర్చులకు సరిపోతా ఉంది..ఇబ్బందే లేదన్నా ... అంటూ మహిళా తల్లులు...... అన్నా...యాడికె ల్లింటివి ? సేద్యం కాడికి పోయింటి తమ్ముడు పాల ఆవులను తీసుకొని షెడ్ కాడ కట్టేసి వస్తి..... ఎమ్మెల్యే నాని అన్నను... ఆవులకు షెడ్ అడిగితే... కట్టమన్నాడు... ఆవులకు భలే చోటు దొరికిందన్న...మినిగోకులంతో... ఎమ్మెల్యే అన్నకు మా ఇంట్లోవాళ్ళు దండం... దండం అని చెప్పమన్నారు తమ్ముడు..ఎమ్మెల్యే అన్న కు చెప్పండి మరి మరి అంటూ ఓ రైతు సోదరుడు .... ఇలా ప్రతి ఇంటా వెల్లువిరిసిన సంక్షేమాల సౌరభాలతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఏడాది పాలనలో కూటమి శ్రేణులకు ప్రతి కుటుంబం పూలబాటగా మారింది. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు కూటమి పాలనలో జరిగిన ఏడాది సుపరిపాలనకు తొలి అడుగు అనే కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు బుధవారం కోడెకంభంవారిపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. వ్యక్తి అభివృద్ధి చెందితేనే వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులతో పాటు మునుపెన్నడును జరగనంత అభివృద్ధిని ఎమ్మెల్యే పులివర్తి నాని చేసి చూపించారని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం భరోసాగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి ప్రజా ఆశీస్సులు మెండుగా ఉన్నాయని అన్నారు. అనంతరం ఇంటింటా పార్టీ ప్రచార కరపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో మండలం ఉపాధ్యక్షుడు మునస్వామినాయుడు ప్రధాన కార్యదర్శి మదనమోహన్ మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ అనంత చంద్రశేఖర్ గురుమూర్తి వెంకట్ రెడ్డి జేడీ బాలాజీ మోహన రెడ్డి మల్లిఖార్జున శ్రీనివాసులు వెంకటప్ప కూటమి ప్రభుత్వ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ కు నివేదికలు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి జూలై 02 మనం న్యూస్ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నిర్దేశించిన లక్ష్యాల ప్రగతి సాధనపై నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 3న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ కు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నిర్దేశించిన లక్ష్యాల ప్రగతి నివేదికలతో గురువారం సాయంత్రం జరిగే వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాదుల వార్షిక క్రెడిట్ కార్యాచరణ ప్రణాళికతో పాటు సూక్ష్మ వార్షిక ప్రణాళిక సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ పీఎం సూర్యఘర్ వర్షాకాల ముందస్తు చర్యలు తదితర అంశాలతో నివేదికల సిద్ధం చేసుకుని హాజరు కావాలన్నారు జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో అన్నమయ్య జిల్లాను మెరుగైన స్థానంలో నిలిచేటట్టు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు జిల్లాలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లలో మంచి రుచికరమైన భోజన సదుపాయాలను పరిశుభ్రంగా పారిశుధ్య పనులు సమయపాలన పాటించే విధంగా మరింత మెరుగుపరిచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు అంతేకాకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజలలో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించి పురోగతి సాధించాలన్నారు పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని అలాగే చెత్త సేకరించి తరలించేందుకు కావలసిన ట్రై సైకిల్ ఆటో ల వివరాలను నివేదికలను తయారు చేయడంతో పాటు గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎఫ్ పోషణ్ నమోదు కార్యక్రమం మరింత మెరుగుపడేందుకు కృషి చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు డిపిఓ సిపిఓ ఐసిడిఎస్ పిడి ఎస్పీడీసీఎల్ ఎస్ఈ డిఎంహెచ్ఓ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ల్యాండ్ అక్విటేషన్ సూపరింటెండెంట్ జిల్లా వ్యవసాయ అధికారి ఏపీఎస్ఆర్టీసీ డిఎం రాయచోటి మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు.

**జూలై 03న పార్వేట ఉత్సవం**




చంద్రగిరి జూలై 2 మనం న్యూస్ : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జూలై 02వ తేదీ గరుడ వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. సాయంత్రం 06 గం.లకు ఉత్సవ మూర్తులను వాహన మండపంలోకి వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 గం.లకు లక్ష్మీ హారాన్ని ఆలయ ప్రదక్షిణగా అలంకార మండపంలోకి తీసుకువచ్చి స్వామి వారిని అలంకరించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. జూలై 03న పార్వేట ఉత్సవం....జూలై 03వ తేదీన గురువారం ఉదయం 07 %-% 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11.00 %-% 02.00 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ గడప మెట్లెక్కి అబద్ధవు.. హామీలను వివరిద్దాం..

**వైఎస్సార్సీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరెడ్డి.. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి.**

**ప్రజాక్షేత్రం లో బాబు మోసాలను ప్రతి గడపగడపకు వివరించాలని నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి..**





ఎస్ఆర్ పురం జూలై 2 మనం న్యూస్.. మండలంలోని 49 కొత్తపల్లి మీట్టలో దీపిక కళ్యాణమండపం లోని బాబు హామీ రీ కాలింగ్ మేనిఫెస్టో ఈ కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు. అధికారంలోకి రాకమునుపు ప్రజలపై హామీల వరాలు గుప్పించారు. అప్పటి వరకు సీఎంగా ఉన్న వైఎస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో పాటు మరో పథకాలు చేస్తామని, సూపర్ సిక్స్ పేరిట ఇంకో ఆరు పథకాలు ఇస్తామని ఊదరగొట్టారు. కానీ సీఎం అయ్యాక ఏడాది పాలసలో ఒక్కటీ అమలు చేయ లేదు. అందుకే చంద్రబాబునాయుడు ఇచ్చి న అబద్ధపు హామీలను వివరిస్తూ 'రీకాలిం గ్ మ్యానిఫెస్టో హామీలు ప్రజలకు గుర్తు చేయడం జరిగింది.. అనంతరం జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయనంతగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రజలకు రూ. 2.85 లక్షల కోట్ల సంక్షేమ పథకాలు అందించినట్లు గుర్తు చేశారు. కానీ ఎన్నికల సమయంలో చంద్ర బాబు నాయుడు, ఆయన కూటమి నేతలు ప్రజలకు మోసపూరిత హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చారన్నారు. హామీలు అమలు చేయకపోగా... వైఎస్సార్సీపీ నేత లు, కార్యకర్తలను హతమార్చడం, దాడు లు చేయడం, విధ్వంసాలు సృష్టించడమే వనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల అధ్యక్షులు ఎంపీపీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నల్లారి కిషోర్




కలికిరి జూలై 2 మనం న్యూస్ :రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం ప్రాధాన్యత అంశాలుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్నారు. కలికిరి పట్టణం లోని అమరనాథరెడ్డి కాలనీ లో బుధవారం ఆయన డోర్ టు డోర్ క్యాంపైన్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి ఏడాది కి 3 గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లి కి వందనం పేరు తో ఒక్కొక్క విద్యార్థికి 15 వేలు ఆర్థిక సహాయం, సామాజిక పింఛన్ల పెంపు, పేదవాడి ఆకలి తీర్చడం కొరకు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి 5 రూపాయల కే భోజనం, ఉద్యోగులకు 1 వ తేదీన జీతాలు చెల్లించడం, మెగా డీఎస్సీ తో 16 వేలకు పైగా టీచర్ పోస్టులు బర్తీ, ప్రతి గ్రామానికి రోడ్లు, త్రాగునీరు, గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం వేగవంతంగా నిర్మాణం , రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం ప్రాధాన్యాలుగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, మరియు సంక్షేమంతో ముందుకు సాగుతుందన్నారు. అంతే కాకుండా ఆగస్టు 15 వ తేదీ నుండి మహిళలకు ఫ్రీ బస్ తో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3వేల రూపాయలు, 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు నెలకు 15 వందల రూపాయలు అందిస్తామని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పేదలను ధనికులుగా మార్చడానికి పీ4 విధానం అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి





తిరుపతి, జూలై 02: ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని తిరుపతి విద్యశాఖాధి కెవియన్ కుమార్ అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖాధికారి చాంబర్ నందు బుధవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలతో అడ్మిషన్ల పక్రియపై అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ముందుగా ప్రవేశ మార్గదర్శకాలతో కూడిన ప్రాస్పెక్టర్స్ ని అందించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కరీల్ అడ్మిషన్ పక్రియలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసువులు చేయాలని చెప్పారు.అధికారులు అందించిన మార్గదర్శకాలను తప్పక పాటించాలని,లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏ అధ్యయన కేంద్రమైనా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు పిర్యదులు వస్త ఆ కేంద్రాన్ని ఇన్యక్టివ్ చేయాలని డైరెక్టర్ ఆదేశించినట్లు వివరించారు. ఓపెన్ స్కూల్ లక్ష్యాన్ని చేరుకోవడంలో అందరి కృషి అవసరమని తెలియజేశారు. అధ్యయన కేంద్రాల పరిధిలో రెగ్యులర్ పది,ఇంటర్మడియట్ నందు ఫెయిల్ అయి వున్న విద్యార్థుల వివరాలను సేకరించి,వారిని సంప్రదించి ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్ పొందేటట్టు కృషి చేయాలని తెలియజేశారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కూడా రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్లతో సమానమైనవన్నరు.

ఎవరో చేసే పొరపాట్లకు వ్యవస్థకు చెడ్డ పేరు రావటం సరికాదని అన్నారు.ఓపెన్ స్కరీల్ లో చదవటానికి, రాయటానికి కనీస విషయ పరిజ్ఞానం వున్న వారినే అడ్మిషన్ చేసుకోవడం మంచిదని సూచించారు. అడ్మిషన్ కోసం వచ్చిన విద్యార్థులతో,వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రవేశం ఇవ్వాలన్నరు. అడ్మిషన్ల పక్రియ అంతా పారదర్శకంగా వుండాలని చెప్పారు.ఓపెన్ స్కరీల్ నడపటం సామాజిక సేవా కార్యక్రమంగా డీఈఓ అభివర్ణించారు.అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు జాతి నిర్మాణంలో భాగస్వ మ్యులన్న సంగతి మరువకూడదని హితవు పలికారు.అడ్మిషన్ల సందర్భంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలని కోరారు.పుస్తకాలు,సర్టిఫికెట్లు అభ్యర్థులకు పోస్టులో పంపుతున్నారని,దీని వలన పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. అడ్మిషన్ల సమయం మరింతగా పెంచాలని అధ్యయణ కర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు.గత విద్య సంవత్సరంకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇంకనూ కొంతమందికి రాలేదని అధికారులకు తెలిపారు.ఓఫెన్ స్కరీల్స్ పరీక్షలు జరిగే సమయం లో ఇతర పోటీ పరీక్షలను నిర్వహించ కుండా చూడాలని కోరారు.సర్టిఫికెట్ల పంపిణీని పూరిశీలించు కోవటానికి సులభతరం చేసామని చెప్పారు.అందరి దృష్టి ఓపెన్ స్కూల్స్ పై ఉన్నదని దానికి తగ్గట్టుగా సమన్వయకర్తలు మసలుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి కేంద్రానికి మార్గదర్శకాలతో కూడిన ప్రాస్పెక్టర్స్ అందించామని,వాటిని అనుసరించి అడ్మిషన్లు చేయాలన్నారు.రాష్ట్ర ఓపెన్ స్కరీల్స్ సొసైటీ సమన్వయ కర్త నరసింహారావు మాట్లాడుతూ అధ్యయన కేంద్రాల సమన్వకర్తల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిస్కరించటానికి కృషి చేస్తమన్నరు.ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మరియు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్,గురుస్వామి రెడ్డి,తిరుపతి జిల్లా లోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు,జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లఘువారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం

**భక్తులతో కటికటిలాడిన శ్రీ శక్తి పీఠం.**

**అంగరంగ వైభవంగా శ్రీవారాహి దేవికి సారె సమర్పించిన భక్తులు.**

రామచంద్రపురం : మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలలో బుధవారం శ్రీ లఘు వారాహి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వారాహి దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామిలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం 10 గంటలకు రాయల చెరువు పేట గ్రామానికి చెందిన మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, మాధవి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళ వాయిద్యాలు, డప్పులు బాణా సంచాలు పేలుస్తూ గ్రామం నుండి ఊరేగింపుగా సారె, పొంగళ్లను తీసుకొచ్చి పీఠాధియేశ్వరి రమ్యానంద భారతి స్వామికి అందజేశారు, శ్రీ వారాహి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ఓం శక్తి నామ స్మరణల నడుమ ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. అనంతరం

శ్రీ లఘు వారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. ఏడవ రోజు 7000 మంది భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులు శ్రీవారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు

భక్తులందరికీ అమ్మవారి తీర్థప్రసాదాలు, పసుపు, కుంకుమ, బొందారాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహకులు శ్రీకాంత్, ప్రసాద్, సుధారాణి భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజసుయాగం



శ్రీకాళహస్తి జూలై 2 మనం న్యూస్:శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అనుబంధమయ శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజులు స్వామి ఆలయంలో వార్షిక తిరునాళ్ల లో భాగంగా ఆరవ రోజు అయిన బుధవారం ఆలయ వేద పండితులు సమక్షంలో శ్రీకృష్ణ పాండవుల అగ్రజుడైన ధర్మరాజు రాజసుయాగం ఘనంగా నిర్వహించారు ముందుగా ద్రౌపతి ధర్మరాజుల ఉత్సవ మూర్తి విగ్రహాలను అతి సుందరంగా అలంకరించి ఆలయంలో పరిశీలించారు అనంతరం ఆలయ వేద పండితులు మంత్రోత్సవాల నడుమ రాజసూయగాని అత్యంత రమణీయంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తం అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ గారిని సత్కరించిన తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప.



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ గారు తమ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల దర్శనార్థం విచ్చేశారు, రేణిగుంట విమానాశ్రయం నందు బిజెపి ముఖ్య నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు డా.చంద్రప్ప గారు,వారి కుమారుడు తరుణ్ వీరిని శాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు .


## స్వర్ణ ఆంధ్ర ఏ 2047 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




రాయచోటి జులై 02 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ శ్రీ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ మరియు నియోజకవర్గ 6 మండలాల తహసిల్దార్ లు మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు

## ఇంజనీరింగ్ పరీక్ష ఫలితాలలో మెరిసిన శ్రీ సాయి ఇంజనీరింగ్( అటానమస్) కళాశాల విద్యార్థులులి






రాయచోటి జులై 02 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల( అటానమస్ ) తృతీయ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలాగే యూనివర్సిటీ విడుదల చేసిన తృతీయ సంవత్సర ఫలితాలు యందు కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ పరిధిలో కళాశాలను అగ్రస్థానంలో నిలబెట్టారని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులను మరియు కళాశాల అధ్యాపకులను అభినందించారు. తృతీయ సంవత్సర రెండవ సెమిస్టర్ ఫలితాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో సయ్యద్ సనా సాజియా 94.94 శాతం తో మొదటి ర్యాంకు కలకడ సఫియా 89.89 శాతంతో రెండవ ర్యాంకు, పఠాన్ ముస్కాన్ 89.46 శాతంతో మూడవ ర్యాంకు మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి షేక్ మూలింటి సబిహా 89.5 శాతంతో మొదటి ర్యాంకు ఎస్ హుమేర 87 శాతంతో రెండవ ర్యాంకు ఎం. వెంకట పవిత్ర 86శాతంతో మూడవ ర్యాంకు సాధించారని తెలియజేశారు కళాశాలలో అకాడమిక్ అంశాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ అర్థమెటిక్ రీజనింగ్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ కల్పించి ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్నామని తెలియజేశారు ఫలితాల యందు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి .బాలాజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటరమణ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగాధిపతి శుభహాన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి %ూ%. కరుణాకర్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర గాయాలు పాలైన కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి

**విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్**

**కూలీ వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం**



మదనపల్లె, జూలై 2,మనం న్యూస్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర గాయాలు పాలైన రోజువారి కూలీ వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పటేల్ రోడ్డు, పెట్రోల్ బంక్ ఎదురుగా, మనపురం గోల్డ్ షాప్ ముందు ఉన్న విద్యుత్ లైన్ మరమ్మతుల కోసం కూలికి వచ్చిన నిమ్మనపల్లి మండలం తవలం గ్రామం వుంటవారిపల్లి చెందిన కూలీ వెంకటరమణ విద్యుత్ శాఖ వలన ఆసుపత్రిపాలైనాడు. ఆసుపత్రిలో వెంకటరమణ వెంకటరమణ కుటుంబాన్ని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పరామర్శించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ఇస్తా రీతిన ఎల్సీలు తీసుకోవడం తీసుకున్న ఎల్సీలు పైన స్పష్టత లేకపోవడం ఈ కారణంగా వెంకటరమణ తీవ్ర గాయాలు పాలవ్వాల్సి వచ్చిందని వివరించారు. మదనపల్లి ట్రాన్స్కో డి ఈ గంగాధరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, సచివాలయం గ్రేడ్ టూ జెఎల్ఎం లకు కూడా ఎల్సీలు ఇచ్చేయమని ఆదేశాలు ఇవ్వడం అంటే ప్రజల మీద ఆయనకున్న అభిప్రాయం ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఈ కారణంగానే విద్యుత్ యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. బుధవారం మదనపల్లి పట్టణంలో రిపేర్లు కారణంగా ఎల్సీ తీసుకున్న లైను ఒకటైతే మరో లైన్ మరమ్మతుల కోసం రోజువారీ కూలీలను ఎక్కించడం అంటే కూలీల ప్రాణాలతో చెలగాటం ఆడడం తప్ప మరొకటి కాదని అన్నారు. సగం శరీరం కాలిపోయి ఆసుపత్రి పాలైన వెంకటరమణ కుటుంబాన్ని అధికారులు ఎవరూ కనీసం పరామర్శ కూడా చేయలేదంటే, ఎంత నిరంకుశంగా ఉన్నారో అర్థమవుతుందని అన్నారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మదనపల్లి విద్యుత్ అధికారులు వైఖరి పైన సమగ్ర దర్యాప్తు చేయడంతో పాటుగా మదనపల్లి డిఇ గంగాధరమ్ను తప్పించాలని విద్యుత్ ప్రమాదంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన లైనింగ్ ఇన్స్పెక్టర్ లైన్ మాన్ సచివాలయం జేఎల్ఎం లను వెంటనే సస్పెండ్ చేయాలని వెంకటరమణ కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, వైద్య ఖర్చులు చెల్లించాలని డిమాండ్ చేశారు.